రాగం :

తాళం :

రచన : డా॥ ఆచార్య తిరుమల

సంగీతం :

గానం :

# 47. నవ్వులు చిలికించే

ప॥ నవ్వులు చిలికించే మేమంతా ఒక్కటే

దివ్వెలు వెలిగించే ధ్యేయం మా కొక్కటే ॥నవ్వులు॥

చ॥1 మా మాటల మావిచివురు - చూసి కూయు కోయిల

మా చూపుల లే వెన్నెల - పూసి మురియు ఆ నెల

రుతువులన్ని వసంతాలె మాకు - రోజులన్ని పండుగలే మాకు ॥నవ్వులు॥

చ॥2 పుస్తకాల పూల తేనె - జ్ఞానం మాకాహారం

గురువులనే గోపురాల - నీడల మా విహారం

మేము తాక కరిగిపోవు శిలలు - మేము లేక లేవులే కమ్మని కలలు ॥నవ్వులు॥

చ॥3 ఐక్యత మా బాణం - ఆనందం మా ప్రాణం

కాంతి ప్రగతి పారమ్యం - శాంతి సీమ మా గమ్యం

మానవతే కుల దైవము మాకు - మా నవతే కలరావము మీకు ॥నవ్వులు॥